ప్రజాశక్తి

శనివారం 20 మే 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్

విత్తనాలు అందుబాటులో ఉంచండి

- ఆధునిక దేవాలయాలు ఆర్‌బికెలు
- బహిరంగ మార్కెట్లపై ప్రత్యేక దృష్టి
- అధికారులకు రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వ్యవసాయ సీజన్ ప్రారంభం కానుండటంతో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవనంలో జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సమావేశం చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న మంత్రి సురేష్ మాట్లాడుతూ గత ఏడాది వినియోగాన్ని, ప్రస్తుత ఏడాది పరిస్థితులను అంచనా వేసి ముందుగానే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎరువులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా స్థానికంగానే రైతులకు ▶ 2లో

'అమృత్'లో రూ.445.87 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టపట్

రాష్ట్ర నీటి ప్రణాళికలో భాగంగా "అమత్ 2.0" పథకంలో ప్రకాశం జిల్లాలోని మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలలో పలు ప్రాజెక్టులు చేపట్టడానికి రూ.445.87 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఈ మేరకు జీవో నెంబర్.60 విడుదల చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలో పాత్రికేయులతో వీటికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. నీటి సరఫరా కోసం పొదిలికి రూ.110 కోట్లు, మార్కాపురం మున్సిపాలిటీకి రూ.74.22 కోట్లు, గిద్దలూరు నగర పంచాయతీకి రూ.2.54 కోట్లు, కనిగిరి నగర పంచాయతీకి రూ.3.74 కోట్లు, చీమకుర్తి నగర పంచాయతీకి రూ.2.76 కోట్లు, ఒంగోలు నగర పాలక సంస్థకు ▶ 2లో

ప్యాకేజీల కోసం ఎదురుచూపులు



- సమీపిస్తున్న 'వెలిగొండ' ప్రారంభం గడువు
- జూన్ తర్వాత నిధులు వస్తాయని చెబుతున్న వైసిపి నేతలు
- నిర్వాసితులు ఖాళీ చేయకుండా నీళ్ల విడుదల ప్రశ్నార్థకమే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అక్టోబర్‌లో వెలిగొండకు నీళ్లిచ్చాకే ఎన్నికలకు పోతామని సిఎం జగన్ చీమకుర్తిలో జరిగిన సభలో ప్రకటించారు. గడువు సమీపిస్తోంది. దీన్ని పూర్తిచేయడానికి, ప్రారంభించడానికి ఇప్పటివరకూ నిధులదే పెద్ద సవా లుగా మారింది. గత ప్రభుత్వం ఐదేళ్లూ గడు వులు పెడుతూ సాగదీసిందే తప్ప దాన్ని పూర్తిచేసి నీళ్లివ్వలేకపోయింది. జగన్ సిఎం అయ్యాక కూడా ఏటా గడువు పెడుతూనే వచ్చారు. నాలుగేళ్లు నిండింది. పనులు పూర్తి కాలేదు. నిర్వాసితుల సమస్యలు తీరలేదు. దీంతో ప్రస్తుతం ఉన్న గడువుపైనా నమ్మకం కనిపించడం లేదు.

ఎన్నో సవాళ్లను అధిగమించి యుద్ధ ప్రాతిపదికన చేయాల్సినవి చేస్తేనే అనుకున్నది సాధ్యమవుతుంది. అందుకు నిధులే కీలకం. ప్యాకేజీల కోసం నిర్వాసితులు ఎదురుచూస్తున్నారు. వారికి ఏమీ ఇవ్వకుండా నీళ్లివ్వడం సాధ్యం కాని వ్యవహారంగానే మిగులుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఐదు నెలల్లో ఇవన్నీ చేయాల్సి ఉంది. సిఎం జగన్ గతంలో నాలుగుసార్లు గడువు పెట్టారు. కాలం గడిచిపోయిందే తప్ప రైతులకు నీళ్లు ఇవ్వలేదు. జరగాల్సినవి చూస్తే ప్రాజెక్టు పనుల్లో కీలకమైన రెండో సొరంగం తవ్వకాలు కొనసాగుతున్నాయి. మరో కిలోమీటరున్నరకు పైగా పనులు జరగాల్సి ఉంది. ప్రారంభానికి ఈ ప్రాజెక్టు సన్నద్ధం కావాలంటే అన్నికన్నా ఆర్థికపరమైన ఎజండానే ముందుంది.. నిధులేకుండా దీన్ని ప్రారంభించడం సాధ్యం కాదు. ఎందుకంటే అక్కడ సుమారు 11 గ్రామాల్లో 7 వేల మందికి పైగా నిర్వాసితులున్నారు. వన్‌టైం సెటిల్‌మెంటు కింద రూ.12.50 లక్షల ప్యాకేజీ ప్రకటించారు. కాలనీల్లో ఇళ్ల స్థలాలూ కేటాయించాలి. ఇల్లు కూడా ఇస్తారు. ఇంటిని తీసుకుంటే కొంత ప్యాకేజీలో తగ్గుతుంది. ఏదేమైనా ఇందుకోసం సుమారు రూ.1000 కోట్ల వరకూ కావాలి. ఐదు నెలల్లో ఇవన్నీ జరగాలి. ప్రాజెక్టులో కనీసం 10 టిఎంసీల నీటిని నింపాలన్నా తక్షణం డ్యాంలో ఉండే గ్రామాలు సుంకేశుల, కాకర్ల, అక్కచెరువుతాండ తదితర ముంపు గ్రామాలను తక్షణం ఖాళీ చేయించాలి. ఇక్కడే 70 శాతం నిర్వాసితులున్నారు. ఎందుకంటే ఇవే పెద్ద గ్రామాలు. ఇక నిర్వాసితులను ఇప్పటివరకూ ప్యాకేజీలకు అర్హులుగా 4266 మందిని గుర్తించారు. అవార్డు పాస్ చేశారు. వీరికి వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన కాలనీల్లో 2549 ఇళ్ల పట్టాలిచ్చారు. మరో రెండు వేల మందికిపైగా నిర్వాసితుల ప్యాకేజీల కోసం దరఖాస్తు చేసుకున్నారు. విచారణలో ఉన్నారు. వీరిని కూడా గుర్తించి ప్యాకేజీకి ▶ 2లో



మండుటెండలో.. వసతులు కరువై.. అల్లాడుతున్న 'ఉపాధి' కూలీలు

▶ 4లో



వాలంటీర్లకు పురస్కారాలను అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

నిజాయతీకి మారుపేరు సుందరయ్య

- విలువలతో కూడిన రాజకీయాలు నడిపిన మహా నేత
- సిపిఎం సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య
- పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి



సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న పూనాటి ఆంజనేయులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజాప్రతినిధులు నిజాయితీగా ఎలా ఉండాలో ఆచరణలో రుజువు చేసిన త్యాగశీలి పుచ్చలపల్లి సుందరయ్య అనిసిపిఎం సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య తెలిపారు. విలువలతో కూడి రాజకీయాలను నడిపారని చెప్పారు. స్థానిక సుందరయ్య భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పూనాటి ఆంజనేయులు పూలమాల వేసి.. నివాళులర్పించారు. తరువాత జరిగిన సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అధ్యక్షత వహించారు. ఈ సభలో వై.సిద్ధయ్య మాట్లాడుతూ దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకుంటున్న పాలకులు పేద ప్రతినిధులుగా ఫోజు పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భూపంపిణీ, పేదలకు ఇళ్లు, ఇళ్లస్థలాల అంశాన్ని ప్రభుత్వ ఎజెండాగా మార్చి ఘనత కమ్యూనిస్టులు, ప్రజా ఉద్యమాలదేనని తెలిపారు. దక్షిత భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సిపిఎం అఖిల భారత ▶ 2లో

గ్రామ, వార్డు వాలంటీర్లు

సేవాస్ఫూర్తితో పనిచేయాలి

- ప్రతి ప్రభుత్వ పథకాన్నీ ప్రజలకు చేరవేయాలి
- కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గ్రామ, వార్డు వాలంటీర్లు సేవాస్ఫూర్తితో పని చేయాలని, ప్రతి ప్రభుత్వ పథకాన్నీ ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. వాలంటీర్ల అవార్డుల ప్రదానోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమాన్ని బాపట్లలో తిలకించేలా ప్రత్యక్ష ప్రసారానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. అనంతరం జిల్లాలోని 25 మంది వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలను జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, శాసన మండలి సభ్యులు పోతుల సునీత, శాసనసభ సభ్యులు కరణం బలరామకష్ణమూర్తి చేతుల మీదుగా అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మొత్తం 7,686 మందికి పురస్కారాలు లభించాయన్నారు. చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకష్ణమూర్తి, శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత మాట్లాడుతూ వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు సారథులుగా మంచి సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించే బాధ్యతను వాలంటీర్లు అదష్టంగా భావించాలన్నారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో వాలంటీర్లు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టరు సిహెచ్.శ్రీధర్, సి.పి.ఓ జి.భరత్, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎండలోనే ఎండుతూ..

- పని ప్రదేశంలో కానరాని టెంట్లు, తాగునీరు, మెడికల్ కిట్లు

- ఉపాధి కూలీలకు తప్పని అవస్థలు



ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలు

ప్రజాశక్తి-పిసిపల్లి

ఉపాధి కూలీలు మండుటెండలో పని చేస్తున్నారు. కళ్ళు తిరిగినా, అలసి పోయినా ఎర్రటి ఎండలోనే కూర్చోవాల్సిందే. గత వారం రోజులుగా మండలంలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతోంది. అయినప్పటికీ పొట్టకూటి కోసం కూలీలు పనికి వెళ్లక తప్పడం లేదు. వ్యవసాయం దెబ్బతినడంతో పనులు లేక ఉపాధిహామీ పనులే దిక్కుయ్యాయి. పని ప్రాంతంలో కనీస సౌకర్యాల కోసం నిధులు కేటాయించకపోవడంతో కూలీ తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ఎండకు బయటకు పోవద్దని ఆరోగ్య శాఖ, రాష్ట్ర ప్రభుత్వంహెచ్చరికలు జారీ చేసినప్పటికీ కూలీలకు మాత్రం అది వర్తించడం లేదు. పని ప్రాంతంలో చెట్టు నీడ కూడా లేదు. చిల్లచెట్లు, ముళ్ల కంపే వారికి నీడన్నున్నాయి. ఎండలు ఎక్కువ కావడంతో కూలీలు వెంట తెచ్చుకున్న బాటిళ్ళల్లోని నీరు గంటకే అయిపోతున్నాయి. మజ్జిగ ఊసేలేదు. మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. వేసవి తీవ్ర కారణంగా ఎక్కు సేపు పనిచేయలేక పోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలని కూలీలు కోరుతున్నారు. **కనిగిరి :** ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు పని ప్రదేశాల్లో కనీస వసతులు ఉండటం లేదు. పొట్టకూటి కోసం అవస్థలు పడుతూనే పనులు నిర్వహిస్తున్నారు. కూలీలకు సకాలంలో వేతనాలు అందడంలేదు. దీంతో వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గత ఏడాదిలో చేసిన పనులకు సంబంధించిన వేతనాలు ఇప్పటికీ చెల్లించలేదని కూలీలు వాపోతున్నారు. ప్రస్తుతం ఆరు వారాలుగా పనులు పనిచేస్తుంటే 2 వారాలకు సంబంధించిన కూలీ ఇచ్చినట్లు తెలిపారు. కూలీలు వేసవి తీవ్రత తట్టుకోలేక విలవిలలాడుతూనే పనులు చేస్తున్నారు. పని ప్రదేశంలో టెంట్, మంచినీరు,మెడికల్‌కిట్,మజ్జిగ పంపిణీ లాంటి సౌకర్యాలు లేవు. ఇళ్ల వద్దనుంచి బాటిల్‌లో నీరు తెచ్చుకొని కూలీలు తమ గొంతు తడుపుకుంటున్నారు. పని ప్రదేశంలో ఫీల్డ్ అసిస్టెంట్,మస్టర్ రిజిస్టర్లు అందుబాటులో లేకపోవటం కొసమెరుపు.

ప్యాకేజీల కోసం ఎదురుచూపులు

(మొదటిపేజీ తరువాయి)

అర్హత అవకాశం ఇవ్వాలి. అధికారులు ఈ విషయంలో వేగంగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇక గ్రామాల్లో నిర్వాసితులు పాలకపక్ష నేతల దయాదాక్షిణ్యాలపైనే ఉండాల్సి వస్తోంది. దళారులు తెరపైకి వచ్చారు. జాబితాల్లో పేర్ల కోసం లంచాలు ఇవ్వాలని వసూళ్లు చేశారు. అయినా చాలామందికి ప్యాకేజీలు ఇస్తారా?లేదా?అనే సందిగ్ధం నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసితుల విషయంలో ఉదాసీనత కనిపించడం లేదు. ఏదో రకంగా కోతలు పెట్టి నిధులు తగ్గించుకునేందుకే ప్రాధాన్యత ఇస్తోంది. నిర్వాసితులు ముంపు గ్రామాల నుంచి ఎప్పుడు బయట పడదామా అనుకుంటున్నారు. అక్కడ కనీస వసతులు కూడా లేవు. నీళ్లు లేనందున ముంపు భూముల్లోనే సాగుచేసుకుంటూనే ఉన్నారు. బయటకు వస్తే జీవనోపాధి ఏమిటనేదీ స్పష్టత లేదు. ఎన్నికల్లో లబ్ది కోసం ప్రాజెక్టును ప్రారంభించేందుకు హడావుడి తప్ప నిర్వాసితులకు తిరిగి శాశ్వత జీవనోపాధి కల్పించే చర్యలు మాత్రం కనిపించడం లేదు. కేవలం కాలనీలు మాత్రం ఇస్తున్నారు. భూమి కోల్పోతున్న రైతులకు సాగుచేసేందుకు మళ్లీ భూములు ప్రశ్నార్ధకంగా మారాయి. ఇచ్చే ప్యాకేజీలు తీసుకుని పట్టణాలకు వెళ్లి కూలీలుగా మారాల్సిందే.. నిర్వాసితుల వ్యవహారం ఇలా ఉంటే ప్రాజెక్టు పనులు కూడా పూర్తికావాల్సి ఉంది. రెండో సొరంగం పనులను మొదటి సొరంగం ద్వారా చేపట్టారు. ఇవి ప్రహసనంగా మారాయి. ఈ పనులు పూర్తి కావాలి. మొదటి సొరంగంలో రోడ్డును వేశారు. దీన్ని కూడా 18 కిలోమీటర్లు పొడవునా వేసి రెండో సొరంగంలో తవ్విన మట్టిని బయటకు తెస్తున్నారు. అంటే రెండో సొరంగం పూర్తికాకుండా మొదటి సొరంగంలో రోడ్డును తొలగించడం సాధ్యం కాదు. ఐదు నెలల్లో రెండో సొరంగం పనులు పూర్తి చేస్తారా? లేదా? అనేదీ చూడాలి. ప్రస్తుతం వర్షాలకు సొరంగాల్లో నీళ్లు చేరాయి. వీటిని తోడేస్తున్నారు. ఇది రాజకీయపార్టీలకు ఎన్నికల ప్రాజెక్టుగా మారింది. సిఎం జగన్ అక్టోబరులో గడువు ప్రకటించగా.. ఇటీవల మార్కాపురం ప్రాంతంలో పర్యటించిన టిడిపి అధినేత చంద్రబాబు తాము అధికారంలోకి రాగానే మిగిలిన పనులను పూర్తిచేసి దీన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. ఏదేమైనా వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం ఎన్నికలకు ముందా? లేక తర్వాత అనేది ఇప్పుడున్న ప్రభుత్వంపైనే ఆధారపడింది.

నిజాయతీకి మారుపేరు 'సుందరయ్య'

(మొదటిపేజీ తరువాయి)

తొలి ప్రతిపక్ష నేత పుచ్చలపల్లి సుందరయ్య అని గుర్తు చేశారు. పుచ్చలపల్లి సుందయ్య యువతరానికి ఆదర్శప్రాయుడని, తెలుగు గడ్డలో పుట్టి జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి పొందిన మహా నేతని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమానికి సుదీర్ఘకాలం పాటు నాయకత్వం వహించిన అగ్రనేత, స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ విశాలాంధ్రలో ప్రజా రాజ్యం కోసం కృషి చేసిన వ్యక్తి, వీర తెలంగాణ విరోచిత పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్యని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో పాలించిన ప్రధాన పార్టీలు ప్రజల జీవితాలలో మౌలిక మార్పులు తేలేదని, రాజకీయాలను వ్యాపారంగా మార్చారన్నారు. ఓటును సరుకుగా మార్చేసి నేడు పాలకులు కార్పొరేట్ రాజకీయాలు చేస్తున్నారని, ఇది ప్రజా స్వామ్యానికి విరుద్ధమైన చర్యని తెలిపారు. సుందరయ్య విలువలతో కూడిన రాజకీయాలను సూత్రబద్ధ, సైద్ధాంతిక రాజకీయాలను నడిపారని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న పాలకులు నిత్యం పేదల ప్రతినిధులుగా చెప్పుకొంటూ ఆదానీలు, కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ, పేద, మధ్యతరగతి ప్రజలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల తరపున నిలబడి, పోరాడింది కమ్యూనిస్టులు, వామ పక్షాలు, అభ్యుదయవాదులేనని తెలిపారు. ఆ వారసత్వాన్ని భవిష్యత్తులో అందరూ కలిసి ముందుకు తీసుకుపోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.కె.మాబు, కంకణాల ఆంజనేయులు, ఒంగోలు నగర కార్యదర్శి జి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కె రమాదేవి, బి.రఘురామ్, నగర నాయకులు తంబి శ్రీను, హుస్సేన్, దామా శ్రీనివాసరావు, బాలచంద్రం, బాబు, వినోద్, సువర్ణరాజు, షేక్ అమీర్, బ్రహ్మయ్య, ప్రవీణ్, మోహన్ పాల్గొన్నారు.

విత్తనాలు అందుబాటులో ఉంచండి

(మొదటిపేజీ తరువాయి)

అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ విధానమని తెలిపారు. ఆర్.బి. కె.లు రైతులు అన్ని అవసరాలు తీర్చే ఆధునిక దేవాలయాలని ఆయన అభివర్ణించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు ఆర్‌బికెల ద్వారా రైతులకు పూర్తి స్థాయిలో సేవలు అందించాలని మంత్రి స్పష్టం చేశారు. ఎంఆర్‌పి ధరలను ఉల్లంఘించి ఎరువులు, విత్తనాలను విక్రయించకుండా బహిరంగ మార్కెట్లపై దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతినెలా ఆర్‌బికె, మండల స్థాయిలో జరిగే వ్యవసాయ సలహా కమిటీ సమావేశాలలో సభ్యులు ప్రస్తావిస్తున్న అంశాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన అంశాలపై జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుదామన్నారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితి ఎదురైనా అండగా ఉంటామనే ధైర్యం రైతులకు కల్పించాలన్నారు. ఎండలతో పశువులు చనిపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపైనా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఛైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పంటల సేకరణ, ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియలో ఎదుర వుతున్న సాంకేతిక సమస్యలను సత్వరమే పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. విభిన్న రకాల పంటలను సాగు చేయడానికి పలువురు రైతులు మొగ్గు చూపుతున్నందున వారి ఆసక్తి మేరకు ఇండెంట్ తీసుకుని విత్తనాలను సరఫరా చేయాలన్నారు. వ్యవసాయ, మత్స్య శాఖ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ మాదాసి వెంకయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బేబీరాణి, ఆత్మ పీడీ అన్నపూర్ణ, డిఆర్‌డిఎ పీడీ బి. బాబూరావు, ఎపిఎంఐపి పీడీ బి. రవీంద్రబాబు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, మార్క్‌ఫెడ్ డి.ఎం. హరికృష్ణ, మార్కెటింగ్ ఏడీ ఉపేంద్ర, పౌర సరఫరాల సంస్థ డి.ఎం. గ్లోరియా, జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి సుభాషిణి, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏఒలు, మండలాల వ్యవసాయ సలహా కమిటీల అధ్యక్షులు, అధికారులుపాల్గొన్నారు.

'అమృత్'లో రూ.445.87 కోట్లు మంజూరు

(మొదటిపేజీ తరువాయి)

రూ.88.75 కోట్లు రాను న్నాయని తెలిపారు. సీవరేజ్, సెప్టేజ్ నిర్వహణ కోసం ఒంగోలు కార్పొరేషన్‌కు రూ.158.52 కోట్లకు ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. నీటి వనరుల ఆధునీకరణ, పచ్చదనం పరిశుభ్రత కోసం దర్శికి రూ.1.1 కోట్లు, ఒంగోలుకు రూ.4.24 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. మొత్తంగా ప్రకాశం జిల్లాలో 7 ప్రాజెక్టుల కోసం రూ.445.87 కోట్ల విలువైన పనులు చేపట్టడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రకమైన 313 ప్రాజెక్టుల కోసం. రూ.5366.21 కోట్లు ఖర్చు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

ప్రజాశక్తి
శనివారం 20 మే 2023

నిస్వార్థ ప్రజా సేవకుడు పుచ్చలపల్లి సుందరయ్య

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి రమాదేవి ● ఘనంగా సుందరయ్య 38వ వర్ధంతి సభ

ప్రజాశక్తి-చీరాల

దక్షణ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నిస్వార్థ ప్రజా సేవకుడని సీపీఎం రాష్ట్రా కార్యవర్గ సభ్యులు డి రమాదేవి అన్నారు. శుక్రవారం సుందరయ్య 38వ వర్ధంతి సభ చీరాల బాపనమ్మ కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు సిపిఎం నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర శాసనసభ నేతగా, పార్లమెంట్ నేతగా ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహనతో చట్టసభల్లో చర్చకు పెట్టారని అన్నారు. రాజకీయాలలో ప్రజాప్రతినిధిగా సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన నేత అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా పోరాటాలో ముందుండి నడిచారని అన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యల మీద నిర్దిష్టమైన అవగాహనతో సంఘాలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. సుందరయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సభకు సిపిఎం నాయకులు ఎం వసంతరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం చీరాల కార్యదర్శి ఎన్ బాబురావు, సిపిఎం నాయకులు పి కొండయ్య, ఎల్ జయరాజు, డీ నారపరెడ్డి, కె ఎల్లమంద, రాజా, బి సుబ్బారావు, అదిశంకరయ్య, భాస్కర్, ఐటిసి నాయకులు సుధీర్, పి కాలేష్, సిహెచ్ శివరాజ్, శివనాడియన్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరు: కొల్లూరు మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతగా ఆంధ్ర రాష్ట్ర శాసనసభ పార్లమెంటు నేతగా ప్రజా సమస్యలపై పోరాడిన ప్రజా ప్రతినిధిగా పుచ్చలపల్లి సుందరయ్య నిలుస్తాడని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా పోరాటంలో ముందుండి నడిపించారన్నారు. కుల సమస్యల మీద అంటరానితనాన్ని నిర్మూలించడంలో నిరంతరం పోరాటం చేశారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య మొట్టమొదటి కూలి సంఘాన్ని ఏర్పాటు చేసి కూలీలు సమస్యలను పరిష్కరించడంలో అహర్నిశలు కృషి చేశారన్నారు.

కొల్లూరు మండల పరిధిలోని తోకలవానిపాలెం గ్రామంలో వాటర్ ట్యాంక్ సెంటర్ వద్ద శుక్రవారం సిపిఎం అగ్రనేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి యూనియన్ బ్యాంకు రిటైర్డ్ ఆఫీసర్ మేడికొండ అనిల్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ నిడంబరమైన జీవితాన్ని గడిపిన మహోన్నతమైన వ్యక్తి సుందరయ్య అని ఆయన అన్నారు.

మేదరమెట్ల: కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని పురస్కరించుకొని మేదరమెట్ల యుటిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రాసంగలపాడులో పార్టీ సభ్యులు శ్రమదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఎం సభ్యులు నందికోలు సుబ్బారావు, కంచర్ల సుధాకర్, జయరావు, చావా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం చెరుకుపల్లి మండల కార్యదర్శి కే శరత్ పిలుపునిచ్చారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద ప్రజానీకానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి రమాదేవి

అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు అనిత తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి: పీడిత ప్రజల మనిషి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అద్దంకి సుందరయ్య భవనంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సుందరయ్య గురించి జెవివి నాయకులు కె రఘుచంద్ మాట్లాడుతూ కష్టజీవులు సమస్యలు పరిశీలన చేసి ఆ సమస్యల పరిష్కారం కోసం సుందరయ్య కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి డివిజన్ బాధ్యులు బి విజయ్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి జి వెంకట్రావు, కే ప్రమీల, రావులపల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ డి వీరయ్య, జి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేమూరు: దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత ప్రజల నేత, అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి అమృతలూరు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమృతలూరు మండలం, యలవర్రులో సుందరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం వేమూరు కార్యదర్శి బి అగస్టిన్ మాట్లాడుతూ సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో పుట్టి నిత్యం పేద ప్రజల కోసమే పని చేసిన మహోన్నతుడు అని కొనియాడారు. ఆయన జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటిగా ఆయన సొంత గ్రామంలో వ్యవసాయ కూలీల కోసం సంఘాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. పార్లమెంట్లో తొలి ప్రతిపక్ష నాయకుడుగా ఉండి సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లేవారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, సుందరయ్య ప్రజా సమస్యలపై చేసిన సూచనలు, ఆయన ఉపన్యాసాలు అందరి మన్ననలు పొందాయని అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం, తెలంగాణలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన సుందరయ్య సామాన్యులచేత తుపాకీ పట్టించి జమీందారులను, రజాకార్లను తరిమికొట్టి 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేయించారన్నారు. సుందరయ్య జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో గరికపాటి రమేష్ కుమార్, కొత్తపల్లి మేథ్యూస్, మల్లంపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: సీపీఎం అగ్రనేత, దక్షణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాత, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగింది. ముందుగా సీపీఎం పట్టణ నాయకులు వై కిషోర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆనతరం సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ దక్షణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతగా, ఆంధ్ర రాష్ట్ర శాసనసభ నేతగా, పార్లమెంట్ నేతగా ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహనతో ఉండి రాజకీయాలలో ప్రజా ప్రతినిధిగా సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన నేతగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా పోరాటాలో ముందుండి నడిచారని పేర్కొన్నారు. కార్మికులు, రైతాంగం, ప్రజాసమస్యలపై సుందరయ్యను ఆదర్శంగా తీసుకుని సీపీఎం ప్రజా సమస్యలపై పోరాటంలో ముందంజలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ప్రజా సంఘాలు



అమృతలూరు మండలం యలవర్రులో సుందరయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

నేతలు వై కిషోర్, బి నాగరాజు, వై నవీన్, కె రమేష్, జె ధర్మరాజు, అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు: పేదల కోసం పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్యను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా సిఐటియు కార్యదర్శి సిహెచ్ మజుందార్ అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని ప్రజాసంఘాల నాయకులు పర్చూరులోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం బొమ్మల సెంటర్‌లో ఉన్న సిఐటియు జెండాను ఆవిష్కరించారు. నేతాజి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, నల్లమడ రైతు సంఘం నాయకులు నరిశెట్టి ఆచార్యులు, ఎం డేవిడ్, బి చినదాసు, లావు నాగేశ్వరరావు, కుర్రా హనుమంతరావు, రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: సిపిఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలు ఇంకొల్లులో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ పేదల కోసం సుందరయ్య చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో మాదల అంజయ్య, నల్లపు రంగారావు, కసుకుర్తి గంగయ్య, యర్రం గోవిందరెడ్డి, బి శంకర్, ఎన్ భానూప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


చినగంజాం: సమాజం మారాలని, సమ సమాజం రావాలని జీవితాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేసిన మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం నాయకులు జి ప్రతాప్ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ జరిగింది. అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి రాఘవులు, జి పుల్లారావు, సూర్య చంద్ర ప్రకాష్, మస్తాన్, రిక్షా కార్మికులు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

పంగులూరు: సీపీఎం అగ్రనేత, దక్షణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాత, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ పంగులూరులో శుక్రవారం సాయంత్రం జరిగింది. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా సందర్భంగా జరిగిన సభలో సీపీఎం జిల్లా రాయిని వినోద్‌బాబు, తలపనేని రామారావు లు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాతగా, ఆంధ్ర రాష్ట్ర శాసనసభ నేతగా, పార్లమెంట్ నేతగా ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహనతో పని చేశారన్నారు. రాజకీయాలలో ప్రజా ప్రతినిధిగా, సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన నేత, స్వాతంత్ర్య సమరయోధుడిగా పోరాటాల్లో ముందుండి నడిచారని వినోద్‌బాబు, రామారావు అన్నారు. కుల సమస్య మీద, అంటరానితనంపై దళితులతో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం, నిరాడంబరంగా జీవించిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అన్నారు. కార్మికులు, రైతాంగం, ప్రజా సమస్యలపై సుందరయ్యను ఆదర్శంగా తీసుకుని సీపీఎం ప్రజా సమస్యలు పోరాటంలో ముందంజలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తల్లపనేని సుబ్బారావు, గుడిపాటి మల్లారెడ్డి, జి తిరుపాలు, సాంబశివ రావు, బాచిన ఆంజనేయులు, తల్లపనేనీ సుకన్య పాల్గొన్నారు.

భట్టిప్రోలు: దక్షిణ భారత దేశ క్షమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భట్టిప్రోలులో సిపిఎం నాయకులు జి సుధాకర్, నాగ మల్లేశ్వరరావు, మురుగుడు సత్యనారాయణలు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి నాగరాజు, శ్రీనివాసరావు, ఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



అద్దంకిలో సుందరయ్యకు నివాళులర్పిస్తున్న దృశ్యం



రేపల్లెలో సుందరయ్యకు సిపిఎం శ్రేణుల నివాళి

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-దొనకొండ



మృతి చెందిన చిన్న మస్తాన్‌రెడ్డి

యువకుడు ఉరి వేసుకుని మృతి చెందాడు. ఈ సంఘటన మండలం లోని నరసింహ నాయుని పాలెం గ్రామంలో శుక్రవారం జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం.. గ్రామా నికి చెందిన శృంగారపు చిన్న మస్తాన్‌రెడ్డి(25) తరచూ తీవ్రమైన కడుపు నొప్పితో బాధ పడుతుండేవాడు. ఈ క్రమంలో శుక్రవారం కడుపు నొప్పి తాళలేక తన ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి వివాహం కాలేదు. తల్లి అనసూయమ్మ ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని ఎస్ఐ ఎం సైదుబాబు పరిశీలించారు.

కోటా రాధ హత్య కేసులో నిందితుల కోసం పోలీసుల గాలింపు చర్యలు

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండలంలోని జెల్లెలపాడు గ్రామానికి చెందిన కోటా రాధా హత్య జరిగిన సంఘటన పలు అనుమానాలు తావిస్తోంది. బుధవారం సాయంత్రం మృతురాలు కనిగిరి వెళ్ళి వస్తానని ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పి వెళ్ళింది. ఈ క్రమంలో తన వద్ద తీసుకున్న అప్పులో కొంత నగదు ఇస్తానని స్నేహితుడు చేసిన మెసేజ్‌కు స్పందించి డబ్బు కోసం కనిగిరిలోని పామూరు బస్టాండుకు వచ్చింది. అక్కడి నుంచి నిందితులు వారి ప్లాన్ ప్రకారం కోటా రాధాను వాహనంలో ఎక్కించుకొని వెళ్లి ఉంటారని అనుమానం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఆమెను ఎవ్వరూ లేని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అనుమాషంగా అతి దారుణంగా హింసించి హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. ఆ హత్యను ప్రమాదంగా చిత్రించడానికి సినీ ఫక్కీలో ఉండేలా ఆమెపై వాహనాన్ని ఎక్కించి రాధా తల్లిదండ్రులు స్వగ్రామానికి సమీపంలో పడవేశారని చెబుతున్నారు. ఈ హత్య ఏ విధంగా జరిగిందో పూర్తి వివరాలు పోలీసులు విచారణలో తెలియాల్సి ఉంది. నిందితుల కోసం గాలింపులు చర్యలు చేపట్టి ఆమె స్నేహితుడు బంధువులను విచారిస్తున్నట్లు సమాచారం.



క్షతగాత్రులకు 108 వాహనంలో చికిత్స చేస్తున్న సిబ్బంది

ప్రమాదం నుంచి కాపాడిన 108 సిబ్బంది

ప్రజాశక్తి-పిసిపల్లి: మండలంలోని పెదఒరిమడుగు వద్ద బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయాలైన వారిని 108 సిబ్బంది కాపాడారు. గురువారం రాత్రి 10.30 గంటల సమయంలో పెదఒరిమడుగు సమీపంలో బైక్‌ను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న వారు రోడ్డుపై తీవ్ర గాయాలతో పడిపోయారు. శంకరాపురం నుంచి కనిగిరి డయాలసిస్ పేషెంట్లను తీసుకెళ్తున్న 108 వాహనం సిబ్బంది రోడ్డుపై గాయాలతోపడిన వారిని గుర్తించి వారిని వెంటనే ఇఎంటి హరినారాయణ, పైలెట్ మహేష్ ముగ్గురు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అనంతరం క్షతగాత్రుల బంధువుల కోరిక మేరకు కనిగిరిలోని సంజీవిని వైద్యశాలకు తరలించారు. గాయపడిన వారు కనిగిరి మండలం ఏరువవారిపల్లెకు చెందిన ప్రతాప్, చిన్నబాబు, దీపికగా గుర్తించారు. 108 సిబ్బంది సేవలను పలువురు అభినందించారు.

వస్త్రాలు బహూకరణ

ప్రజాశక్తి-పర్చూరు: రోటరీక్లబ్ పర్చూరు ఆధ్వర్యంలో నూతలపాడు ఆశ్రయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. నాగభైరు అప్పారావు, సుజాత గార్ల జ్ఞాపకార్థం కుమారుడు, కోడలు డాక్టర్ కిషన్ కుమార్, అనిత దంపడులు ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, భసం రాజగోపాల్‌రెడ్డి, ఆంజనేయులు, చంద్రం, ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మి పాల్గొన్నారు.

మండుటెండలో.. వసతులు కరువై..

అల్లాడుతున్న కూలీలు ● పసిబిడ్డలతో తల్లుల అవస్థలు ● పనుల వద్ద కనీస సౌకర్యాలు కరువు ● కనపడని ప్రథమ చికిత్స కిట్లు, టెంట్లు ● పట్టించుకోని యంత్రాంగం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

పట్టెడన్నం కోసం ఉపాధి పనులు చేస్తున్న కూలీలు మండుటెండకు అల్లాడిపోతున్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కూలీలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. 40 డిగ్రీలు ఆపై ఉష్ణోగ్రతల మధ్య టెంట్లు కూడా లేని పరిస్థితిలో కూలీలు పనులు చేస్తున్నారు. మార్టూరు మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులు చేస్తున్నారు. 7వేల మందికి జాబ్ కార్డులు ఉండగా ఒక్క మార్టూరులోనే 1200 మంది ఉపాధి కూలీలు పనిచేస్తున్నారు. పనులు చేసే చోట కాస్తంత నీడ కూడా లేకపోవడంతో మండుటెండలో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. పసిబిడ్డలతో సహా తల్లులు ఉపాధి పనికి రావడంతో ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 7 గంటలకే పనులకు వెళ్తే గంటసేపటికే ఎండలు మండిపోతున్నాయి. పనులు కూడా ముందుకు సాగడం లేదు. పనులు చేసే చోట ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో లేవు. మండల కేంద్రం మార్టూరు మంచినీటి చెరువులో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలకు తాము ఇంటి వద్ద నుంచి తెచ్చుకున్న నీరు అయిపోతే తాగడానికి గుక్కెడు నీటి కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. పని చేసే చోట నీడ కోసం చెట్ల కిందకు పరుగులు తీయడం, చెట్లు లేకపోతే మండుటెండలోనే పనులు చేయాల్సివస్తోందని కూలీలు వాపోతున్నారు. ప్రభుత్వం ఉపాధి పనులు చేసే కూలీలకు టార్పాలిన్‌లు, ప్రథమ చికిత్స కిట్లు పంపిణి చేసింది. టార్పాలిన్‌లను పనులు చేసే చోట నీడ కోసం వేయాల్సి ఉంది. ఉపాధి పనులు చేసే చోట ఏదైనా ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స కిట్ల ద్వారా తాత్కాలికంగా చికిత్స చేసుకునేందుకు వీలుంది. అయితే కిట్లు, టార్పాలిన్‌లు పనుల వద్ద కనిపించడం లేదు. దీంతో అధికారుల తీరు పలు విమర్శలకు దారితీస్తోంది. కూలీలు పనులు చేసేందుకు గడ్డపారలు, చెలగ పారలు కూడా పంపిణీ చేయడం లేదని కూలీలు ఆరోపిస్తున్నారు. మంచి నీటి కోసం గతంలో ఒకొక్క కూలికి రూ.5 ఇచ్చారని, ప్రస్తుతం ఇవ్వడం లేదని కూలీలు ఆరోపిస్తున్నారు. మండుటెండలో 4,5 గంటల పాటు ఏకధాటిగా పనులు చేసి దాహం వేస్తె తాగడానికి నీటి వసతి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కూలీలు ఆవేదన చెందుతున్నారు. తమ సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

కూలీలకు సౌకర్యాలు కల్పిస్తాం: నక్కల లక్ష్మీనారాయణ, ఏపీఓ

ఉపాధి కూలీలకు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి టార్పాలిన్ పట్టల సరఫరా లేకపోవడంతో కూలీలకు అందించలేకపోయాం. అవి రాగానే వెంటనే ఉపాధి కూలీలకు అంద జేస్తాం. ప్రథమ చికిత్స కిట్లు లేనిచోట వెంటనే అందిస్తాం. ఒక్కొక్కరికి కనీస కూలి రూ.272 అందజేస్తున్నాం. చేసిన పనులకు బిల్లులు వెంటనే అందేలా చూస్తాం.

కూలి గిట్టుబాటు కావడం లేదు: మల్లా అరుణ



మండుటెండలో ఉపాధి పనులు చేసినా కూలి గిట్టుబాటు కావడం లేదు. పని చేసే చోట సౌకర్యాలు లేవు. ప్రథమ చికిత్స కిట్లు కూడా అందుబాటులో లేవు. వేసవి కాలంలో చేస్తున్న పనికి కూలితో పాటు అలవెన్స్ సౌకర్యం కల్పించాలి. బిల్లులు సక్రమంగా అందించాలి.

పని చేసే చోట నీడ కల్పించాలి: మల్లా కుమారి



మండుటెండలో పనూలు చేస్తున్నాం. నీడ కోసం చెట్లు కూడా లేవు. టెంటు సౌకర్యం కల్పిస్తామని చెప్పి ఎక్కడా ఏర్పాటు చేయలేదు. నీడ కల్పిస్తే పనులు ముందుకు సాగుతాయి. పని చేసే చోట తాగునీరు సౌకర్యం కల్పించాలి. బిల్లులు సక్రమంగా చెల్లించి ఆదుకోవాలి.

పని ప్రాంతంలో వసతుల లేమి

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని యనమదల గ్రామంలో పనులు జరుగుతున్న ప్రాంతంలో వసతులు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. మండు వేసవిలో కూలీలకు మజ్జిగ, టెంటు, ప్రథమ చికిత్స పెట్టె లాంటి వసతులు అందుబాటులో లేవు. వ్యవసాయ పనులు లేక కూలీలు ఉపాధి పనులకు వస్తున్నారు. అయితే పని ప్రాంతంలో వసతులు లేక కూలీలు ఇబ్బంది పడుతున్నారు. పని ప్రాంతంలో తగిన వసతులు కల్పించాలని కూలీలు కోరుతున్నారు. మండలంలో మొత్తం 8,200 జాబ్ కార్డులు ఉన్నాయి. రోజుకు సుమారుగా 3,000 మంది వరకు కూలీలు పనులకు హాజరు అవుతున్నారు. కొన్ని గ్రామాల్లో తగిన కూలి రావడం లేదని అంటున్నారు.

తాగునీరు అందించాలి: పి.ఏసుదాసు, కూలీ



పని ప్రదేశం వద్ద తాగునీటిని అందించాలి. నీడ కోసం టెంటు ఏర్పాటు చేయాలి. ఇతర వసతులు కూడా కల్పించాలి.

సౌకర్యాల కల్పనకు నిధులు లేవు

జి రమేష్‌బాబు, ఎపిఒ

సర్వర్ ఎన్ఐటికి మారిన తరువాత కూలీలకు తాగునీటికి, గడ్డపార, గంపలకు నిధులు ఏమీ రావడం లేదు అని చెప్పారు. దాతల సహకారంతో మజ్జిగ ప్యాకెట్లు వడగాలులు ఎక్కువగా ఉన్న రోజులలో పంపిణీ చేశామని చెప్పారు. నిబంధనల ప్రకారం కూలీలకు పూర్తి స్థాయి వేతనం వేస్తున్నామని అన్నారు. కూలీలు తాగునీటిని తమ ఇంటి నుంచి తెచ్చుకుంటున్నారని తెలిపారు.

'ఉపాధి'లో సౌకర్యాలు కల్పించాలి

అధికారులకు కూలీల విన్నపం



బల్లికురవలో మండుటెండలో పనిచేస్తున్న కూలీలు

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో జరుగుతున్న పనులను గురువారం 'ప్రజాశక్తి' విలేకరి విజిట్ చేసింది. ఈ సందర్భంగా కూలీలు పడుతున్న పలు ఇబ్బందులు వెలుగులోకి వచ్చాయి. మండే ఎండల్లో పని చేసేందుకు వారు నానా అవస్థలు పడుతున్నారు. వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న దాఖలాలేవీ కనిపించలేదు. పనులు జరుగుతున్న చోట టెంట్లు, తాగునీటి వసతులు కూడా ఏర్పాటు చేయలేదు. ఇంటి నుంచి తెచ్చుకున్న నీళ్లే తాగుతున్నామని కూలీలు 'ప్రజాశక్తి 'ఎదుట వాపోయారు. ఇక ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్యం వంటి సౌకర్యాల జాడే కానరాలేదు. చాలా మందికి పనులు కల్పించకపోవడం వల్ల కూడా వలసబాట పడుతున్నట్లు తెలిసింది.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు సరైన వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. పని ప్రాంతాల్లో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మండలంలో రోజుకు 4,500 నుంచి 6,000 మంది వరకు కూలీలు పనులు చేసి ఉపాధి పొందారు. ప్రస్తుతం పని ప్రాంతాల్లో సరైన సదుపాయాలు లేక చాలామంది కూలీలు పనులకు రావడం లేదు. మండలంలో రోజుకు నాలుగు వేల నుంచి 7వేల మంది వరకు కూలీలు పనులు చేశారు. పనులు చేసే సమయంలో గాయాలపాలై ఇంటికి వెళ్తే ఆ రోజు వేతనం ఇవ్వడం లేదని కూలీలు వాపోతున్నారు. పని ప్రాంతాల్లో నీటి వసతి లేక ఇంటి నుంచే బాటిళ్లలో తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉంది. పనికి వెళ్లడం కోసం విధిగా రవాణా వసతి కల్పించాలనే నిబంధన ఉన్నప్పటికీ అధికారులు లెక్కచేయడం లేదు. గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో పనులకు వెళ్లాల్సి వస్తే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాల్సి ఉన్నా ఆ విషయం గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎండలోనూ కష్టపడి పని చేస్తున్నా కూలి డబ్బులు సక్రమంగా అందక కొన్ని చోట్ల ఆందోళనకు దిగుతున్నారు.

ప్రభుత్వం ప్రతేడాది ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం నెరవేర్చడం లేదు. ప్రతేడాది కూలీలకు వేసవిలో అందించే భత్యానికి ఈసారి మంగళం పాడారు. ఎర్రటి ఎండలో పని చేస్తున్న కూలీలు కొద్ది సేపైనా సేద తీరడానికి టెంట్లు వేయాల్సి ఉంది. కానీ ఎక్కడా వాటిని ఏర్పాటు చేయలేదు. ఎండలో మాడిపోతున్నారు. దీనికి తోడు కనీసం తాగునీటి వసతిని కూడా కల్పించడం లేదు. తాగడానికి కనీసం నీరు లేకుండా ఎండల్లో పని చేయడం వల్ల ఎండదెబ్బకు గురై అనేకమంది అనారోగ్యం బారిన పడుతున్నారు. పని చేసే ప్రాంతంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే వారికి చికిత్స చేసేందుకు ప్రథమ చికిత్స కిట్లను ఈ మధ్యనే ప్రభుత్వం మంజూరు చేసింది. ఉపాధి కూలీలకు తాగునీటితో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాల్సి ఉన్నా అధికారులు ఇంతవరకు ఎక్కడా వీటిని అందించిన దాఖలాలు లేవు.

ఇంటి నుంచే నీళ్లు తెచ్చుకుంటున్నాం..

చండ్లగుండ్ల నాగయ్య, ఉపాధి హామీ కూలీ: గుంటుపల్లి (కొత్తపాలెం)

పనులు చేస్తున్న చోట నీళ్ల సరఫరా లేదు. తాగే నీళ్లను ఇంటి నుంచే తెచ్చుకోవాలని చెప్తున్నారు. నీళ్లకు డబ్బులు ఇస్తున్నామంటున్నారు కానీ అవి వస్తున్నాయో లేదో నాకు మాత్రం తెలియదు. మెడికల్ కిట్లు లేవు. ఎండ ఎక్కువగా ఉన్నందున కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్‌లయినా ఇస్తే బాగుంటుంది. నీడ కోసం టెంట్లు లేవు. సేదతీరాలంటే ఎక్కడైనా చెట్టు ఉంటే కొద్దిసేపు ఉంటున్నం, లేకపోతే లేదు.

ఎర్రటి ఎండలో పనులు చేస్తున్నాం

పెద్ది ఏడుకొండలు, గుంటుపల్లి

పని ప్రదేశాల్లో టెంట్ సౌకర్యం లేదు. గాయపడితే మందులు లేవు. దాహం వేస్తే నీరు కూడా ఉండదు. ఇంటి నుంచి వాటర్ బాటిళ్లను తెచ్చుకుంటున్నాం. లీటర్ బాటల్ ఏం సరిపోతుంది. నీరు పెట్టమని మేట్‌లను అడిగినా పట్టించుకోరు. చాలా రోజుల నుంచి కూలి డబ్బులు ఆలస్యంగా వేస్తున్నారు.

వసతులు కల్పించటం లేదు..

ఏల్చూరి రత్నకుమారి (రత్తమ్మ), ఉపాధి హామీ కూలీ, గుంటుపల్లి కొత్తపాలెం

ఉపాధి పనుల వద్ద సరైన వసతులు లేక కూలీలు ఇబ్బంది పడుతున్నారు. పని ప్రాంతాల్లో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూలీలకు తాగునీరు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, విశ్రాంతి తీసుకోవడానికి టెంట్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

ఉపాధి కూలీలకు ఎంత కష్టం..



ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు

ప్రజాశక్తి-కర్లపాలెం

గొప్ప ఆశయంతో ప్రారంభమైన ఉపాధి హామీ పథకంలో బాపట్ల జిల్లా వ్యాప్తంగా లోపాలు తలెత్తుతున్నాయి. ఉన్న ఊర్లోనే ఉపాధి ని పొందవచ్చని గ్రామీణ ప్రజలు ఎక్కవగా ఆసక్తి చూపుతున్నారు. అయితే నేడు మండుటెండలో ఎలాంటి ఉపశమన సదుపాయాలు కల్పించకుండా కూలి పనులు చేయాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉపాధి కార్మికుల కు మంచి నీళ్ళు, మజ్జిగ సరఫరా చేయడం లేదు. తీవ్రమైన ఎండలో పని చేయడం వలన అస్వస్థతకు గురయ్యే కూలీలకు పని ప్రదేశంలో ప్రాథమిక వైద్యం అందించే ఫస్ట్ ఎయిడెడ్ కిట్లు కూడా లేవు. గత 3 రోజుల నుంచి 40 నుంచి 44 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇలాంటి సమయంలో ఉపాధి కార్మికులకు పని ప్రదేశంలో నీడ కల్పించి వారికి మజ్జిగ, నీళ్ల సరఫరా చేయడం లేదు. ఈ విషయంపై ఏపీవో సుందరరావును వివరణ కోరగా గత రెండు సంవత్సరాల నుంచి ఈ సౌకర్యాలు అందుబాటులో లేవని అన్నారు. ఉపాధి కార్మికులను తమ మంచి నీరు వారే వెంట తెచ్చుకోవాలని, నీడ వున్న ప్రదేశంలో కూర్చోవాలని చెపుతున్నామని ఆయన తెలిపారు.

పని ప్రదేశంలో పాట్లు



గుళ్లపల్లిలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మరిన్ని రోజులు పని కల్పించాలని, అధిక ఎండలు ఉన్న సమయంలో కనీసం మజ్జిగ అందించాలని ఉపాధి కూలీలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మండల పరిధిలోని అనేక గ్రామాలలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. అయితే అన్ని గ్రామాలలో కనీసం వందరోజుల పని కల్పించడం లేకపోవడంతో కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారు. వంద రోజులు పని కల్పించాలని, అవసరమైతే ఇంకా ఎక్కువ రోజులైనా పని చేస్తామని గుల్లపల్లి గ్రామానికి చెందిన జోగి రామకష్ణ తెలిపారు. అదేవిధంగా వేసవికాలం దష్ట్యా గత సంవత్సరం కల్పించినట్లుగా మజ్జిగ గాని, లేకపోతే రాగిజావ గాని అందజేయాలని, అదే విధంగా సంవత్సరం పొడవునా ఉపాధి హామీ పనులు కల్పిస్తే తమకు కనీస ఉపాధి కల్పించిన వారు అవుతారని వేలిచర్ల సంతోషం అనే మహిళ కోరుతుంది. ఏది ఏమైనప్పటికీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరిన్ని మెరుగులు దిద్దుకుని ప్రజలకు మరింత చేరువ కావాలని, అధిక పని దినాలు కల్పించడం ద్వారా, గ్రామీణుల కష్టాలను తీర్చే విధంగా, చూడాలని పలువురు వేడుకుంటున్నారు.

సుందరయ్య ఆశయాల కోసం పోరాడాలి

కామ్రేడ్ పుచ్చలపల్లికి ఘన నివాళి


ఒంగోలులో నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రజానేత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల కోసం యువత పోరాడాలని ఐజెయు సభ్యులు, మార్కాపురం ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు ఎన్‌వి. రమణ కోరారు. నమ్మిన సిద్ధాంతం కోసం... ప్రజా సమస్యల పరిష్కారం కోసం... తుది శ్వాస వరకు అలుపెరగని పోరాటాలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నేత సుందరయ్య అని కొనియాడారు. సుందరయ్య 38వ వర్ధంతి స్థానిక గడియారం స్తంభం సెంటరులో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని నేటి తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు డికెఎం రఫి మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం డివిజన్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా


గిద్దలూరులో నివాళులర్పిస్తున్న నాయకులు

కన్వీనర్ వేశపోగు సుదర్శన్. సిపిఎం నాయకులు పందీటి రూబెన్, ఏనుగుల సురేష్‌కుమార్, ఏనుగుల రవికుమార్, జవ్వాజి రాజు, షేక్ నన్నెషా, సీనియర్ జర్నలిస్ట్ వెన్నా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. **ఒంగోలు కలెక్టరేట్** : పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు నగరంలో 35 ప్రాంతాలలో సిపిఎం జెండాలను ఎగరవేశారు. సుందరయ్య చిత్రపటాలకు నివాళులర్పించారు. సాగర్ సెంటర్‌లో సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి పేదల కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించారన్నారు. సుందరయ్య స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఖండించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో దేశంలో దోపిడీకి గురి అవుతున్న కార్మికులను కూడగట్టి ఉద్యమాలు నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎస్‌డి.హుస్సేన్, అత్తింటి శ్రీనివాసులు, టి.మహేష్, శ్రీరామ శ్రీనివాసులు, దారా వెంకటేశ్వర్లు, కె.శ్యామ్, కొర్నపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు. మంగమూరు డొంకలో డాక్టర్ ఎన్.రంగారావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.రమాదేవి, జి.ఆదిలక్ష్మి, ఎ.లక్ష్మీనారాయణ, జి.భీష్మాచారి, వి.మాలకొండయ్య, ఎం.సుబ్బారెడ్డి, పీర్ సాహెబ్, ఎస్‌కె. హరికష్ణ, డి.వెంకటేశ్వర్లు, పి.నరసింహా రావు, కె.బాలచంద్రం పాల్గొన్నారు.**పాములూరు** : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సుందరయ్య భవన్‌పై పార్టీ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు షేక్ అల్లాభక్షు ఆవిష్కరించారు. అనంతరం అబ్దుల్ కలాం సెంటర్, కూరగాయల మార్కెట్, వాటర్ ప్లాంట్‌లు, లక్ష్మీనరసాపురం, మోపాడు జెండాలు ఆవిష్కరించారు. అనంతరం సుందరయ్య భవన్ వద్ద సుందరయ్య వర్ధంతి సభ సిపిఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో శంకర్, గౌస్, చల్లా వెంకటేశ్వర్లు, షేక్ ఖాసింసాహెబ్, భానుమతి, పరిమళాదేవి, నాయబా, రామయ్య, మాధవ్, కష్ణ, మస్తాన్ పాల్గొన్నారు.


జరుగుమల్లి : సిపిఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. సిపిఎం సీనియర్ నాయకుడు తన్నీరు సుబ్బారావు జండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసులు,వి.మోజెస్, టి.రాము, జి.అంకయ్య, జి.ప్రసాదు పాల్గొన్నారు. **సిఎస్.పురం** : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశ యాలను కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాల యంలో సుందరయ్య వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎస్. తిరుపతిరెడ్డి, బి. జేసురత్నం, గుర్రం లక్ష్మయ్య, అంకేపల్లి వెంకటేశ్వర్లు, కరిముల్లా, కొండయ్య పాల్గొన్నారు.**చీమకుర్తి** : పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి పంగులూరి కృష్ణయ్య భవనంలో సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు జెండా ఎగురవేశారు. అనంతరం సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు .కెవిపాలెంలో సిపిఎం సీనియర్ నాయకులు పమిడి వెంకటరావు జెండా ఎగురవేసి ,నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాలలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పల్లాపలి ఆంజనేయులు, టి. రామారావు, కుమ్మిత శ్రీనివాసులరెడ్డి, పొత్తూరి సురేష్, బెజవాడశ్రీనివాసరావు, పులి ఓబులరెడ్డి, కొల్లూరి వెంకటేశ్వర్లు,నల్లూరి కృష్ణయ్య, కొండయ్య, ఏడుకొండలు, విజయ్,పమిడి రామారావు, మాదాల నారాయణ, రావూరి వెంకటరావు పాల్గొన్నారు. **దర్శి** : పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు సందు వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక సుందరయ్య భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ సిపిఎం డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరి నాగరాజు, అంజిబాబు, ఈమని నాగేశ్వరరావు, ఆర్ రామకోటిరెడ్డి, కాలేబాషా, ఆదినారాయణ, రంగనాయకులు, ఉప్పు నారాయణ, కావ్య రవితేజ, రాజు పాల్గొన్నారు.**దొనకొండ**: సిపిఎం ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్ర పటానికి కార్యదర్శి చిరుపల్లి అంజయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, కుందుర్తి అనిల్, కోలా కిరణ్, బండారు శ్రీకాంత్, కొండా ఫ్రాన్సిస్, సుధాకర్, పుష్పాంజలి, మహేశ్వరి పాల్గొన్నారు. **కనిగిరి** : పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు జివి.కొండారెడ్డి తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభను స్థానిక సుందరయ్య భవనంలో పిసి.కేశవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బషీర్,ప్రసన్న, ఖాదర్‌వలి, శ్రీను, పిచ్చయ్య పాల్గొన్నారు. **గిద్దలూరు రూరల్** : సిపిఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ నాయకులు వి. బాల కోటయ్య మాట్లాడుతూ సుందరయ్య జీవితం నేటి యువతరానికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.ఆవులయ్య, డివిఎన్.మూర్తి ,బి.నరసింహులు ,డి.థామస్, పిఎస్.రెడ్డి ,రమేష్, డి.శ్రీను ,పి.రాజశేఖర్ ఎ.సుబ్బరాజు, మహేశ్వరరావు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఎపిఐఐ జీవరత్నం పేర్కొన్నారు. మండల పరిధిలోని రాయవరం గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎపిఐఐ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య నిస్వార్థ ప్రజా సేవకుడని కొనియాడారు. సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో ప్రజా, కార్మిక, రైతు ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. అనంతరం ఏడుగురు స్వచ్ఛ భారత్ కార్మికులకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జె. నాగరాజు,పెద్దారవీడు మండల సర్వేయర్ కె.సంజీవయ్య, యం.ఆంజనేయులు, సిపిఎం శాఖ కార్యదర్శి పోడతరపు నారాయణరాజు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు కష్టజీవుల హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం నాయకుడు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని తురకపల్లిలో సుందరయ్య 38వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షుడు ఎస్. వెంకటేశ్వర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. హనుమంతునిపాడులో సిపిఎం మండలశాఖ కార్యదర్శి కత్తి ఏబు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చింతకుంట్ల ఏసు, డివైఎఫ్ఐ నాయకులు కొమ్మల చిన్నరామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, రాములు పాల్గొన్నారు.

మద్దిపాడు : సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, షేక్ ఖాసిం, ఉబ్బా వెంకటేశ్వర్లు, అనంత లక్ష్మి, కాకుమాను సుబ్బారావు, కె. రామకష్ణ, రమణమ్మ, పాల్గొన్నారు. **వెలిగండ్ల** : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని రామా లింగాపురంలో సుందరయ్య చిత్రపటానికి మహిళా నాయ కురాలు కాకర ధనలక్ష్మి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రాయల మాలకొండయ్య, రాయల రమాదేవి, కాకర్ల నాగేశ్వరి, తరుణ్, మోహనవంశీ, ఆదిలక్ష్మమ్మ పాల్గొన్నారు.**టంగుటూరు** : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటెనపల్లి శ్రీనివాసులుతెలిపారు. సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్ స్టాప్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్య ఉన్నత కుటుంబంలో పుట్టి కూడా పేదల బాధలను తెలుసుకొని పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం సాగించాడన్నారు. తెలంగాణ రైతాంగ విప్లవ పోరాటానికి నాయకత్వం వహించిన నాయకుడు సుందరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టంగుటూరు మండల కన్వీనర్ వేసుపోగు మోజెస్, నాయకులు టంగుటూరి రాము, తన్నీరు సుబ్బారావు, కొల్లాబత్తిన శ్రీను, మల్లాల యానాది, పడిదపు రవికుమార్, కొప్పోలు బ్రహ్మయ్య, పి.శ్రీను, టి.పాపారావు, ఎస్.కె శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


మార్కాపురంలో నివాళులర్పిస్తున్న నాయకులు


చీమకుర్తిలో నివాళులర్పిస్తున్న నాయకులు


కనిగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

దర్శి : విశాఖపట్టణంలో ఎల్‌ఐసి ఏజెన్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా 6వ అఖిల భారత మహాసభలు ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఎల్‌ఐసి ఎఒఐ జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబరు ఆర్. రామకోటిరెడ్డి తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. స్థానిక ఎల్‌ఐసి అనుబంధ కార్యాలయం వద్ద ఎల్‌ఐసి ఎఒఐ అఖిల భారత మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్, కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకోటిరెడ్డి మాట్లాడుతూ సేవ్ ఎల్‌ఐసి – ప్రొటెక్ట్ ఏజెన్స్ అను నినాదంతో ఎంతో దూరదృష్టితో ఆలోచించి ఏజెంట్ల సంరక్షణకై 2003లో ఎల్‌ఐసి ఎఒఐను స్థాపించినట్లు తెలిపారు. ఎల్‌ఐసి ఎఒఐ ఏజంట్ల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతూ గ్రూపు ఇన్సూరెన్స్ 12 లక్షలకు పెంచుకోగలిగినట్లు తెలిపారు. మెడికల్ క్లెయిమ్‌లు సాధించినట్లు తెలిపారు. గ్రాట్యుటీ పెంచుకు న్నామన్నారు. ఎల్‌ఐసి 42 లక్షల కోట్ల మూలధనంతో 30 కోట్ల పాలసీదారులతో 14 లక్షల మంది ఏజెంట్లతో నిజాయితీ పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి షేక్ కాలేబాషా, సిఐటియు సీనియర్ నాయకులు సందు వెంకటేశ్వర రావు, ఏజెంట్లు శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగులుప్పలపాడు : వైద్యుల నిర్లక్ష్యంగా కారణంగా మృతిచెందిన తేళ్ల సంధ్య కుటుంబ సభ్యులకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేసి ఆదుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని తిమ్మసముద్రం దళిత కాలనీకి చెందిన తేళ్ల సంధ్య వైద్యుల నిర్లక్ష్యం కారణంగా గురువారం మృతిచెందిన విషయం తెలిసిందే. సంధ్య మృతదేహాన్ని టిడిపి నాయకులు శుక్రవారం సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ సకాలంలో వైద్యంఅందక దళిత యువతి మృతిచెందితే దళిత ఎమ్మెల్యే సుధాకర్‌బాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి కూడా రాకపోవడం సిగ్గుచేటన్నారు. అనంతరం టిడిపి తరపున రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. టిడిపి మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మసముద్రం గ్రామ టిడిపి అధ్యక్షుడు మంగమూరి మధుబాబు, టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి అత్యాల ఏసేపు, నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు చాట్ల నారాయణ, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు తెలగతోటి జాన్సన్, ఎస్‌సి సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు స్వర్ణ కిషోర్ బాబు, నాయకులు ముద్దన రామకష్ణ ప్రసాద్, బొద్దులూరి వెంకట సుబ్బారావు, గంటా హరిబాబు, తేళ్ల శేషుబాబు, దాసు పాల్గొన్నారు.


కార్మికులకు మజ్జిగ అందజేస్తున్న దృశ్యం

కార్మికులకు మజ్జిగ పంపిణీ

శింగరాయకొండ : వేసవిలో కార్మికులకు జివిఆర్ ఫ్యాక్టరీ అండగా నిలుస్తుందని గుంటూరు జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీనివాస కుమార్ తెలిపారు. మండల పరిధిలోని పాత శింగరాయకొండ పరిధిలో ఉన్న సాగర్ గ్రంథ ఎక్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ (జివిఆర్) ఫ్యాక్టరీని శుక్రవారం తనిఖీ చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులకు ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేస్తుంది. దాన్ని చూసి శ్రీనివాసకుమార్ సిబ్బందిని అభినందించారు. అనంతరం కార్మికులతో మాట్లాడారు. వేసవి కాలంలో కార్మికుల రక్షణ కోసం జివిఆర్ ఫ్యాక్టరీ యాజమాన్యం చేపట్టిన మజ్జిగ పంపిణీని అభినందించారు. అనంతరం శ్రీనివాసకుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు లేబర్ కమిషనర్ కోటేశ్వరరావు, జివిఆర్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, హెచ్‌ఆర్ మేనేజర్ ఆరితోటి బాబూరావు, ప్రొడక్షన్ మేనేజర్ శంకర్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొదిలి

పేదల సమక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. పొదిలి మండలం అముదాలపల్లి సచివాలయం పరిధిలోని అన్నవరం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలు అందజేశారు. తొలుత ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, వైసిపి నాయకులకు మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాదాలవారి పాలెం సహకార సంఘం అధ్యక్షుడు కొత్తపులి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరక్టర్ కసిరెడ్డి వెంకట రమణా రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, శ్రీనివాసరెడ్డి, తల్లపురెడ్డి నారాయణ రెడ్డి, పేరం కోదండ రామిరెడ్డి, అంబవరపు నారాయణ రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

కొండపి : అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. కొండపి మండలం పెట్లూరు పంచాయతీ పరిధిలోని చవటపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బ్రహ్మయ్య, పెట్లూరు గ్రామ సర్పంచి ఆరెతోటి ఝాన్సీరాణి, ఎంపిటిసి కోటిరత్నం, చినకండ్లగుంట సర్పంచి షేక్ వన్నూరు సాహెబ్, మూగచింతల సర్పంచి పోకూరి సూర్యనారాయణ, నాయకులు బచ్చల కోటేశ్వరరావు, వేముల రమేష్, చిన్నపరెడ్డి శ్రీనివాసులరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

చీమకుర్తి : మండల పరిధిలోని ఇలపావులూరు ,గాడిపర్తివారి పాలెం, తొర్రగుడిపాడు గ్రామాలలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండలు ఎక్కువుగా ఉన్నందున పని ప్రదేశాలలో మంచినీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ కోసం టెంట్స్ అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమంలో ఇలపావులూరు సర్పంచి పులి రమణయ్య, గాడిపర్తివారి పాలెం సర్పంచి అయ్యవీరయ్య, సొసైటీ అధ్యక్షుడు సూడిదెల విజయ భాస్కరరెడ్డి, టి.గుడిపాడు సర్పంచి యద్దనపూడి అంజలీ,గ్రామ నాయకుడు రాఘవరాజా పాల్గొన్నారు.

సచివాలయంలో తనిఖీ

పెద్దారవీడు : మండల పరిధిలోని తోకపల్లి గ్రామ సచివాలయాన్ని డ్వామా పీడీ కె.శీనారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయం ఉద్యోగులు కచ్చితంగా సమయ పాలన పాటించాలని సూచించారు. అనంతరం జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీనారెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరగా గృహ నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, హౌసింగ్ ఎఇ శ్రావ్య, ఎపిఒ సాంబశివయ్య, సర్పంచి జిలెల్ల మల్లీశ్వరి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

మార్కాపురం రూరల్ : మార్కాపురం పట్టణంలోని ఎరువుల దుకాణాలు, పురుగు మందుల దుకాణాలను విజిలెన్స్ ఎస్ఐ వెంగల్ రెడ్డి, ఎఒ సంగమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో పలు దుకాణాల్లో ఎరువులు మరియు పురుగు మందుల నిల్వల్లో వ్యత్యాసాలు ఉండటాన్ని గుర్తించి వాటి అమ్మకాలను నిలుపుదల చేశారు. సుమారు 3.56లక్షల విలువైన 16.54 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలకు సంబంధించిన పత్రాలు లేక పోవడంతో వాటి అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎఒ దేవిరెడ్డి శ్రీనివాసులు, విజిలెన్స్ కానిస్టేబుళ్లు చంద్రశేఖర్ రెడ్డి, కె. చిన్నికష్ణ పాల్గొన్నారు

ఉపాధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడినా, నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని డ్వామా పీడీ శీనారెడ్డి హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ వేతనదారులకు వంద పని దినాలు కల్పించడంతో వేతనం గిట్టుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దొంగ మస్టర్లు వేసి అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై వేటు తప్పదని హెచ్చరించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని సూచించారు. ఇటీవల కాలంలో ఉపాధి హామీ సిబ్బంది అవకతవకలకు పాల్పడుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులు, కథనాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. కూలీలకు వేతన బకాయిలు లేకుండా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం. రంగసుబ్బా రాయుడు, ఎపిఒ శైలజ, ఐటిడిఎ ఎపిఒ నాగేశ్వరరావు, ఇసి లక్ష్మా నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పొదిలి

108 వాహన ఉద్యోగుల సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. స్థానిక రథం రోడ్డులోని ఎన్‌జిఒ హోంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు కాలం సుబ్బారావు 108 వాహన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా మస్తాన్ వలి (టంగుటూరు), ఉపాధ్యక్షుడిగా భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా వెన్నా గాలిరెడ్డి, కోశాధికారిగా కొమ్ముల ఆదాము ఎన్నికయ్యారు.

'జగనన్న ఆణిముత్యాలు'కు విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి-పొదిలి


భువనేశ్వరి


పరిమళ


తేజస్విని

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని చీతిరాల భువనేశ్వరి మార్కాపురం నియోజకవర్గం నుంచి జగనన్న ఆణిముత్యాలు అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మర్రిపూడి ఎంఇఒ రంగయ్య తెలిపారు. భువనేశ్వరి 600/ 571 మార్కులు సాధించినట్లు ఆయన వివరించారు. మరో తొమ్మిది మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. జగనన్న అణిముత్యాలకు ఎంపికైన భువనేశ్వరి,ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు. **జరుగుమల్లి** : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన మండల పరిధిలోని కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు నియోజకవర్గలో జగనన్న ఆణిముత్యాలు అవార్డులకు ఎంపికకైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.శేఖర్‌బాబు తెలిపారు. మల్లెల పరిమళ, 600/576 , రాచర్ల తేజస్విని 600/576 సాధించినట్లు తెలిపారు. జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయుడు శేఖరుబాబు, సర్పంచి షేక్ మనీషా బాషా, విద్యాకమిటీ చైర్మెన్ కవులు చంద్రరావు, ఉపాధ్యాయులు నెప్పల శాస్త్రి, పుట్టా వెంకట్రావు అభినందించారు.


రికార్డులు పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాసులు

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

జేసీ శ్రీనివాసులు

ప్రజాశక్తి-పామూరు

జగనన్న కాలనీ లేఅవుట్లలో గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టరు శ్రీనివాసులు తెలిపారు. పట్టణ పరిధిలోని గుమ్మనంపాడు, చిలకపాడు గ్రామాలలోని జగనన్న కాలనీలను శుక్రవారం జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు గృహ నిర్మాణాలు పూర్తి చేసుకొనేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో జాయింట్ కలెక్టరును ఎంపిపి గంగసాని లక్ష్మి, హుస్సేన్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఆర్‌డిఒ అజయ్ కుమార్, తహశీల్దారు జ్వాలా నరసింహారావు, ఆర్ఐ, విఆర్‌ఒలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాళ్లదాడిలో చనిపోయాడని చెప్పడం సరికాదు

విలేకర్ల సమావేశంలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


మాట్లాడుతున్న వైసిపి నాయకులు

చేదూరి రాజయ్య అనే వ్యక్తి వైసిపి రాళ్లదాడిలో మరణించినట్లు చెప్పడం సరికాదని ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో వైసిపి నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దొంతా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు దళితులను అవమానించారు కాబట్టి క్షమాపణ చెప్పి యర్రగొండపాలెంలో పర్యటిం చాలని తాము శాంతియుతంగా నిరసన తెలిపినట్లు తెలిపారు. ఎలాంటి రాళ్లదాడికి పాల్పడలేదన్నారు. టిడిపి వాళ్లే ఒక పథకం ప్రకారం జన సమీకరణ చేసుకొని వచ్చారని చెప్పారు. మంత్రి సురేష్ గెస్ట్‌హౌస్ దగ్గరకు రాగానే వేలు చూపించి మీ తడాఖా చూపిస్తానని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారని చెప్పారు. అదే సమయంలో టిడిపి వాళ్లు రాళ్లదాడికి పాల్పడ్డారని తెలిపారు. ఇది ఊహించని పరిణామమన్నారు. మంత్రి తమ పక్కన ఉన్నప్పటికీ పోలీసులు తమను రోడ్డు మీదకు కూడా రానివ్వలేదన్నారు. టిడిపి వాళ్ల రాళ్లదాడికే చాలా మందికి గాయాలయ్యాయని చెప్పారు. భయాందోళన గురయ్యామన్నారు. రాళ్లదాడికి ఎవరు పాల్పడ్డారో పత్రికా ముఖంగా మంత్రి సురేష్ వీడియో క్లిప్పింగ్‌లు ప్రదర్శించారని చెప్పారు. దీనంతటికి కారణం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, చంద్రబాబు నాయుడులే కారణం అన్నారు. వీరిని ఎఫ్ఐఆర్‌లో ముద్దాయిలుగా చేర్చాలన్నారు. మీటింగ్ అయిపోయిన తర్వాత వెళ్లే దారిలో బండి మీద నుంచి జారి పడి దెబ్బలు తగిలి రాజయ్య చనిపోతే రాళ్లదాడిలో చనిపోయాడని రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, పుల్లలచెరువు మండల కన్వీనర్ బివి.సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రెడ్డి వెంకటరెడ్డి, నాయకులు గోపు వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాలకు వేలం కేంద్రానికి మండల పరిధిలోని మూగచింతల, గుర్రపడియా, నెన్నూరు పాడు, చతుకు పాడు, కె.అగ్రహారం గ్రామాలకు చెందిన రైతులు 983 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 918 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 65 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక రూ.200, అత్యల్ప రూ.150, సరాసరి ధరరూ. 197.77పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు తెలిపారు.

ముగిసిన అంత్యక్రియలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మాజీ ఎంపిపి నూనె వీరారెడ్డి (75) గురువారం సాయంత్రం మృతి చెందాడు. ఆయన భౌతికకాయానికి స్వగ్రామమైన మండల పరిధిలోని భూపతిపల్లిలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పాల్గొని వీరారెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపిపి పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, జడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బద్దిగం వెంకటనారాయణరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కుందురు కృష్ణమోహన్‌రెడ్డి, శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

గ్రామాలను తరచూ సందర్శించాలి

నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలి • పెండింగ్ కేసుల విచారణ వేగవంతం చేయాలి • బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

ప్రజాశక్తి-వేటపాలెం

ప్రారంభ దశలోనే నేరాలను అరికట్టడంలో గ్రామ సచివాలయ మహిళా పోలీసుల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపిఎస్ తెలిపారు. వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం ఉదయం ఎస్పీ చీరాల సబ్ డివిజన్ పరిధిలోని వేటపాలెం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ నిర్వహించారు. ముందుగా సిబ్బంది వద్ద నుంచి గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ పరిసరాలను, ఎస్‌హెచ్‌ఓ, రైటర్, కంప్యూటర్ గదులను, కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదిని పరిశీలించారు. కేసు ప్రాప్తికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ/వార్డు సచివాలయ మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారు చేస్తున్న విధుల గురించి తెలుసుకున్నారు. "మహిళా పోలీస్ డ్యూటీ ట్రాకర్" వెబ్ సైట్‌లో వారి రోజువారి విధుల వివరాలను పొందుపరుస్తున్నారా లేదా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రారంభ దశలోనే నేరాలను అరికట్టడంలో గ్రామ సచివాలయ మహిళా పోలీసుల పాత్ర కీలకమని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ ప్రతినిధిగా సచివాలయ పరిధిలో జరిగే విషయాలను తెలుసుకుంటూ వాటిని ఎప్పటికప్పుడు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు తెలియజేయాలన్నారు. భార్యాభర్తల మధ్య వివాదాలు, కుటుంబ తగాదాలు, స్థల వివాదాలు, వర్గ విభేదాల గురించిన సమాచారం తెలుసుకొని వారిపై నిఘా వుంచి వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు తెలియపరచాలన్నారు. దానివలన నేరాలను ప్రారంభ దశలోనే అడ్డుకోవచ్చునన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోనే పోలీస్ సిబ్బంది వారి దత్తత గ్రామాలను వారానికి ఒకసారి కచ్చితంగా సందర్శించాలన్నారు. గ్రామంలోని ప్రజలతో మమేకమై గ్రామాలలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చారా, వస్తే వారి వివరాలు తెలుసుకోవాలన్నారు. పాత నేరస్తుల కదలికలు, గ్రామంలో ఎవరి మధ్యనైనా వర్గ పోరు నడుస్తుందా, వారి వివరాలు తెలుసుకోవాలన్నారు. విచారణ దశలో ఉన్న కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, వృత్తి నైపుణ్యాన్ని జోడించి వేగవంతంగా దర్యాప్తు చేయాలన్నారు. ఇటీవల వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో 8 సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడికి సంవత్సరం కాలంలోనే యావజ్జీవ కారాగార శిక్ష పడిందన్నారు. అదేవిధంగా మిగిలిన కేసులలో కూడా ముద్దాయిలకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని స్టేషన్ ఎస్‌హెచ్‌ఓను, కోర్ట్ కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే వివిధ క్రైమ్ రికార్డులను, సిడి ఫైల్స్‌ను పరిశీలించారు. ప్రతి కేసు ఫైల్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ఆ కేసులో దర్యాప్తు ఎలా నిర్వహించారు, కేసు పురోగతిని ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్‌లో నమోదు చేస్తున్నారో లేదో అని జిల్లా ఎస్పీ స్వయంగా సిసిటిఎన్ఎస్‌లో సరిపోల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్‌పి ఎస్. ప్రసాదరావు, చీరాల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ మల్లికార్జున, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్, సిసి హరికృష్ణ వేటపాలెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి సురేష్, చీరాల రూరల్ ఎస్ఐ జనార్ధన్, వేటపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది, మరియు గ్రామ/వార్డు సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.



పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పి

21న 'వర్తమానం' గ్రంథావిష్కరణ

ప్రజాశక్తి-అద్దంకి

వర్తమానం గ్రంథావిష్కరణ కార్యక్రమం 21న స్థానిక బంగళా రోడ్లో చిన్ని శాంతయ్య, పిచ్చమ్మ సేవాసదన్లో సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుందని గ్రంథ రచయిత చెన్నుపాటి రామాంజనేయులు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలియజేశారు. గ్రంథాన్ని ఉపాధ్యాయ ఉద్యమ నేత కీ.శే సింగరాజు రామకృష్ణయ్యకు అంకితం ఇస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమానికి ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, యు దేవపాలన, చెన్నుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోపిదేవి

గత ప్రభుత్వం సెంటు భూమి ఇవ్వలేదు: మోపిదేవి

ప్రజాశక్తి-రేపల్లె

ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తున్న సెంటు భూములు సమాధులు కట్టుకోవటానికి కూడా సరిపోవని ప్రతిపక్ష పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించటం పేదలను అవమానించటమేనని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా అర్హత ఉన్న ప్రతి పేదవానికి కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలనే ఆశయంతో పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తూ టిడిపి నాయకులు తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సెంటు భూమి కూడా లేని నిరుపేదలు ఎందరో కాల్వ గట్లపైన, రోడ్డు మార్జిన్లలో నివాసం ఉంటున్నరని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సెంటు భూమి కూడా ఇవ్వలేని వారు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, చైర్ పర్సన్ కట్టా మంగ, వైస్ చైర్మన్ తునుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-పర్చూరు

ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో పర్చూరు బుగ్గవేట్ ఎరీనా స్టేడియంలో ఏలూరి యూత్ స్పోర్ట్స్ కల్చరల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు 6వ రోజు అత్యుత్సాహంగా సాగాయి. నమోవెంకటేశాయ హైదరాబాదు, శౌర్య క్లబ్ ఉత్తరప్రదేశ్ జట్ల మధ్య పోటీ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న హైదరాబాదు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 109 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఉత్తరప్రదేశ్ జట్టు 17.1 ఓవర్లలో 110 పరుగులు చేసి విజేతగా నిలిచింది. మధ్యాహ్నం జరిగిన పోటీలో రాజస్థాన్ రాకర్స్, చిక్కోలు చీతాస్ వైజాగ్ జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 127 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన వైజాగ్ జట్టు 14.2 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 128 పరుగులు సాధించి సెమీ ఫైనల్స్‌కు చేరింది. శనివారం ఉదయం జరిగే సెమీ ఫైనల్స్‌లో శౌర్యక్లబ్ ఉత్తరప్రదేశ్, గుంటూరు మలినేని జట్ల మధ్య జరుగుతుంది. మధ్యాహ్నం చిక్కోలు చీతాస్ వైజాగ్, స్పార్టన్ వారియర్స్ తిరుపతి జట్ల మధ్య సెమీఫైనల్ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందజేస్తున్న నాయుడు హనుమంతరావు

5 నుంచి మేరా లైఫ్.. మేరా స్వచ్ఛ నగర్

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పురపాలక సంఘం పరిధిలో జూన్ 5 నుంచి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు పురపాలక సంఘంలో మేరా లైఫ్-మేరా స్వచ్ఛ నగర్ ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రియూజ్, రీసైకిల్) పురస్కరించుకొని, ఈ నెల 17వ తేదీ నుంచి జూన్ 4వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ రవికుమార్ తెలియజేశారు. పట్టణ పరిధిలోని 6వ వార్డ్, ట్యాంక్ రోడ్డు, రామ్ నగర్ వద్ద మరియు 16వ వార్డ్, భవాని సెంటర్, రీడింగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీసైకిల్, రియూజ్) సెంటర్‌ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అద్దంకి పురపాలక సంఘ మున్సిపల్ కమీషనర్ రవికుమార్ తెలిపారు. ఈ నెల 17 నుంచి జూన్ 5 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న దుస్తులు, బూట్లు, చెప్పులు, టోపీలు, పరుపులు, బెడ్ షీట్లు, దుప్పట్లు, పుస్తకాలు, బ్యాగ్‌లు, పిల్లలు ఆడుకునే బొమ్మలు, సైకిళ్ళు, చెక్క కుర్చీలు, ఇనుప కుర్చీలు, టేబుల్స్, చెక్క మంచాలు, ఇనుప మంచాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర వస్తువులను ఈ సెంటర్‌కు అందిస్తే, వారు వాటి అవసరం ఉన్న ఇతరులకు వాటిని అందజేస్తారని తెలిపారు. ఈ సెంటర్‌కు నిరుపయోగంగా ఉన్న వస్తువులు ఇవ్వదలచిన వారు తమ ఏరియాలోని శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీకి సమాచారం ఇవ్వాలని సూచించారు. మనకి పనికిరాకుండా ఉండి, ఇతరులకి ఉపయోగపడే వస్తువులను వారికి అందించి, సహాయపడే విధంగా అవకాశం కల్పిస్తున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సేవలకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

స్కాలర్‌షిప్‌ను సాధించిన ఇంజినీరింగ్ విద్యార్థులు

ప్రజాశక్తి-వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో లోటస్ పెటల్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌ను సాధించారని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు సంయుక్తంగా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల లోటస్ పెటల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షల్లో నెగ్గి 4 సంవత్సరాల స్కాలర్‌షిప్ను కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు మొయిద వేణుగోపాల రావు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు మెషీన్ లెర్నింగ్ విభాగంలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు జి ప్రవల్లిక, ఎస్ తారక నాగాంజలి ఈ స్కాలర్ షిప్‌ను కైవసం చేసుకున్నట్లు తెలిపారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

ప్రజాశక్తి-కొల్లూరు

తోకలవానిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణ నగర్ గ్రామానికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. వాటర్ ట్యాంక్ నుంచి నీళ్ల వెళ్లకపోవడంతో గ్రామ సర్పంచ్ టి కృష్ణమోహన్ పైపులను పరిశీలించి పైపుల్లో నాచు లాంటి చెత్త పేరుకుపోవడాన్ని గమనించారు. దానిని బాగు చేయడానికి రెండు రోజులు సమయం పడుతుందని తెలియడంతో కృష్ణ నగర్ ప్రజలు నీటికి ఇబ్బంది పడకుండా వాటర్ ట్యాంకర్‌ను తెప్పించి రెండు రోజులు నీటిని సరఫరా చేశారు. సర్పంచ్ కృష్ణమోహన్, పంచాయతీ అధికారులైన కే శివకుమార్, వి సాంబశివరావు, సిబ్బంది వి కోటేశ్వరరావు, వి రమేష్, కె సాంసన్ తదితరుల సహకారంతో శుక్రవారం శరవేగంగా పనులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-పర్చూరు

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా తోకల హరిబాబు జ్ఞాపకార్థం పర్చూరు బొమ్మల సెంటర్‌లో మజ్జిగ పంపిణీ చేశారు. దేవరపల్లి ఉప సర్పంచ్ తోకల కృష్ణమోహన్ ఆర్థిక సహకారంతో 900 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు, కోట శ్రీనివాసరావు, పి చంద్రం, గడ్డిపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కోటపాడు మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-పంగులూరు



పాలపర్తి ఇశ్రాయేలు (ఫైల్)

కోటపాడు మాజీ సర్పంచ్ పాలపర్తి ఇశ్రాయేలు(68) బుధవారం సాయంత్రం కిడ్నీ సంబంధిత వ్యాధితో మరణించారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉంటున్న ఇశ్రాయేలు, ఒంగోలులో వైద్యం చేయించుకునేందుకు బయలుదేరి, కొంచెం దూరం వెళ్లిన తర్వాత మరణించాడు. ఇశ్రాయేలు 1994-2001 మధ్యకాలంలో కోటపాడు గ్రామ సర్పంచిగా పనిచేశారు. సర్పంచిగా పనిచేస్తూనే పొగాకు ముఠామేస్త్రిగా ఉండి, అనేకమందితో పని చేయించేవారు. సర్పంచిగా గ్రామంలో అనేక పనులకు శ్రీకారం చుట్టారు. తర్వాత కాలంలో ఉపాధి హామీ పని మేస్త్రిగా ఉండి, ఉపాధి పనులు చేయించేవాడు. షుగర్ వ్యాధితో బాధపడుతున్న ఇశ్రాయేలు, ఇటీవల కాలంలో కిడ్నీ సమస్యలు రావడంతో ఆరోగ్యపరంగా బాగా బలహీనపడిపోయారు. కొంతకాలంగా ఇంటి వద్ద ఉంటున్న ఇశ్రాయేలు, ఈ కాలంలో కిడ్నీ సమస్యపై అనేక హాస్పిటళ్లకు వెళ్లారు. ఇశ్రాయేలుకు భార్య ఎలిసెమ్మ, కొడుకు దానియేలు, కుమార్తెలు వీరమ్మ, రాధ ఉన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' వాయిదా

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వేమూరు నియోజకవర్గ స్థాయి ఇదేమి కర్మ మన రాష్ట్రానికి ముగింపు సభ అనివార్య కారణాల వలన శనివారం నుంచి ఆదివారం నాటికి వాయిదా పడినట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా తెలిపారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ సభకు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు, అభిమానులు నాయకులు పాల్గొనాలని కోరారు. ఆదివారం 3.30 గంటలకు భట్టిప్రోలు టిడిపి కార్యాలయానికి బైక్‌లతో చేరుకోవాలని తెలిపారు. నాయకులు వెంకటేశ్వరరావు ఉన్నారు.

వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో 12వ రోజు గ్రంథ పాలకుడు సుగుణరావు ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 36 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోకెన్ ఇంగ్లీష్ స్టోరీ టెల్లింగ్ సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ అయినటువంటి రాజు వీరు ఫ్యాకల్టీగా పంచాయతీగా దివాకర్ దత్త తెలుగు కథలు గురించి తెలియజేశారు. వీరు రాజు నిర్వహించిన మ్యాథమెటిక్స్ క్విజ్‌లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు క్రికెట్ బాల్స్ క్రికెట్ బ్యాట్, తెలుగు గ్రామర్ పుస్తకాలను బహుమతులుగా అందజేశారు.


సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రమాదేవి, గంగయ్య

పోరాటయోధుడు సుందరయ్య

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ప్రజా సమస్యలపై పోరాడిన యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి అన్నారు. శుక్రవారం సుందరయ్య జయంతి సందర్భంగా బాపట్ల ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి.. ఘనంగా నివాళులర్పించారు. ప్రజాసమస్యలపై పూర్తి అవగాహన కలిగిన నాయకుడిగా, స్వాతంత్ర సమర యోధుడిగా పోరాటాలలో ముందుండి నడిచారన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం దళితులతో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి, నిరాడంబరంగా జీవించిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అన్నారు. అనంతరం ఉప్పరపాలెం సిపిఎం శాఖ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, నూతలపాటి కోటేశ్వరరావు, వెలగా శివరామయ్య, వై.భాస్కరరావు, సామేలు, నాగేశ్వరరావు, సుభాషిణి, ఆర్య, బీటీ రెడ్డి, రాజు, వెంకారెడ్డి, అక్కల రంగారెడ్డి, సుబ్బారెడ్డి, సుభాని పాల్గొన్నారు.

రాజయ్య మృతిపై ఏ విచారణకైనా సిద్ధం

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టిడిపి కార్యకర్త రాజయ్య మృతిపై ఏ విచారణకైనా సిద్ధమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. యర్రగొండపాలెంలో చంద్రబాబు పర్యటన సందర్భంగా రాళ్ళ దాడిలో చనిపోయిన టిడిపి కార్యకర్త రాజయ్య మృతిపై మంత్రి స్పందించారు. శుక్రవారం ఒంగోలు వచ్చిన ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాజయ్య మృతిపై ఏ విచారణకైనా సిద్ధమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు శవ రాజకీయాలు చేయటం మానుకోవాలని హితవు పలికారు. జారిపడటంతో రాజయ్యకు గాయాలైనట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. రాజయ్య మృతి పట్ల తాను విచారణ వ్యక్తం చేస్తున్నానన్నారు.

'మంచికంటి' ఉద్యమ స్ఫూర్తి అభినందనీయం

బైక్ యాత్రను ప్రారంభించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులను, యువతను గ్రంథాలయాల పట్ల ఆకర్షితులను చేసేందుకు సరికొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన మంచికంటి వెంకటేశ్వరరెడ్డి ఉద్యమ స్ఫూర్తి అభినందనీయమని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ప్రముఖ కవి మంచికంటి వెంకటేశ్వర రెడ్డి చేపట్టిన గ్రంథాలయ ఉద్యమ బైక్ యాత్రను శుక్రవారం కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండువేసవిలో సైతం గ్రంథాలయ ఉద్యమానికి పూనుకోవడం సాహసోపేతమైన చర్యని తెలిపారు. నేటితరం గ్రంథాలయాల పట్ల మక్కువ పెంచుకోవాలని, ప్రభుత్వాలు సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు గ్రంథాలయాల్లో ఎక్కువ సమయం కేటాయించి భవిష్యత్తుకు ఉపయోగపడే ఎన్నో విజ్ఞానకర పుస్తకాలు చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ గ్రంథాలయ ఉద్యమం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, డాక్టర్ కొర్రపాటి సుధాకర్ బాబు, మంచి పుస్తకం నిర్వాహకులు చావలి సుధాకర్‌రావు, శ్రీకష్ణదేవరాయ సాంస్కతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, ప్రముఖ గాయకులు నూకతోటి శరత్‌బాబు పాల్గొన్నారు.

పథకాలను
లబ్ధిదారులకు
చేరవేయడంలో

వాలంటీర్ల పాత్ర కీలకం

అవార్డుల ప్రదానంలో కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో వాలంటీర్లదే కీలకపాత్రని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా వారికి సేవామిత్ర, సేవా రత్న, సేవావజ్ర పురస్కారాల ప్రదానం స్థానిక ఏ1 కన్వెన్షన్ హాలులో నిర్వహించిన 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలలో రాష్ట్రంలోనే మన జిల్లా తొలి రెండు స్థానాలలో నిలుస్తుండడంలో వాలంటీర్ల పాత్ర కీలకంగా ఉందన్నారు. జిల్లాలో మొత్తం 10,365 మంది వాలంటీర్లను పురస్కారాలకు ఎంపిక చేశామన్నారు. జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వానొచ్చినా, కరోనా వచ్చినా ప్రతి ఇంటికీ అండగా, ధైర్యంగా నిలబడింది వాలంటీర్లేనని కొనియాడారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లకు ఏ


వాలంటీర్లకు అవార్డులు అందజేస్తున్న కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

సమస్య వచ్చినా అన్ని వేళలా తాను అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఒంగోలు మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సేవావజ్రలో ఒక్కొక్కరికీ రూ.30 వేలు చొప్పున ఇద్దరిని, సేవా రత్నలో ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున 12 మంది, సేవా మిత్రలో ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 1155 మందిని ఎంపిక చేసినట్లు వివరించారు. వీరందరికీ మంజూరు చేసిన రూ.1,18,50,000 విలువైన బ్యాంకు చెక్కును ఈ సందర్భంగా అతిథులు అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, సూర్యబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి కరుణాకర్, మేదర కార్పొరేషన్ చైర్మన్ లలితా నాంచారమ్మ, ఒయుడిఏ చైర్మన్‌ఎస్. మీనాకుమారి, ఇన్‌ఛార్జి మేయర్ వేమూరి సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఆళ్ల రవీంద్రా రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, పలువురు జడ్పీటిసిలు, ఎంపిపిలు, మున్సిపల్ కార్పొరేటర్లు పాల్గొన్నారు.


వైద్యసేవలందిస్తున్న డాక్టర్ ఆంజనేయులురెడ్డి

'నల్లూరి' ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-పొన్నలూరు

ఒంగోలులోని నల్లూరి నర్సింగ్‌హోమ్ హాస్పిటల్ వారి సహకారంతో కే.అగ్రహారం గ్రామంలోని డాక్టర్ భాస్కరరావు హాస్పిటల్ ఆవరణలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. నల్లూరి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సాతులూరి నరసింహమూర్తి మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు నల్లూరి నర్సింగ్ హోమ్‌లో అందిస్తున్నామన్నారు. ప్రముఖ సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ బేరి ఆంజనేయులురెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ శిబిరంలో 267 మందికి బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా చేసి.. వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు కె.బాలుసుమన్, ప్రసూతి మరియు స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు దివ్యభారతి, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసింసైదా, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తలారి రఘువంశి, నిర్వాహకులు ఆర్ఎంపి సుధాకర్, కిషోర్ పాల్గొన్నారు.

రిమ్స్‌లో సాయంకాల ఓపీ సేవలు

- సాయంత్రం 3 నుంచి 4 వరకు కూడా వైద్య సేవలు
- సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్ నాయక్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


ఇఎన్‌టి ఓపీ విభాగాన్ని పరిశీలిస్తున్న సూపరింటెండెంట్

ఒంగోలు సర్వజన ఆసుపత్రి (రిమ్స్)లో సాయంకాలం 3 నుంచి 4 గంటల వరకు ఓపీ సేవలు అందుబాటులో ఉన్నాయని, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్ నాయక్ , వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాల్మన్ రాజు తెలిపారు. డిఎంఈ ఆదేశాల మేరకు తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రజలకు సత్వర, సమగ్ర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వారు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఉదయం ఓపి అనంతరం నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న తరువాత డాక్టర్ ఒపీనియన్ తీసుకోవడానికి ఈ సాయంకాలం సేవలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ మేరకు వైద్యులకు, వైద్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామన్నారు. సాయంకాల ఓపి సేవలను వారు పరిశీలించారు. కార్యక్రమంలో సిఎస్ఆర్ఎం డాక్టర్ చైతన్యవర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి నాటిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-దరిశి

దరిశినాపురి నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో 11వ జాతీయస్థాయి నాటిక పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కీ.శే. దరిశి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి, సినీయాక్టర్ బూచేపల్లి కమలాకర్‌రెడ్డి కళావేదికలో మూడు రోజులపాటు ఈ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలను జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు కలవకొలను అనంత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయవాడ వారు ప్రదర్శించిన కపిరాజు నాటిక అందరినీ ఆకర్షించింది. హైదరాబాదు వారు ప్రదర్శించిన రైతేరాజు నాటిక కూడా అందరినీ ఆకట్టుకుంది.


మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

కాలువల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో సాగునీటి, మురుగునీటి కాలువల అభివృద్ధి పనులు జూన్ 10లోగా పూర్తి చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సాగుకు నీరు విడుదల చేసే సమయంలో కాలువ పనులు పూర్తి చేయడానికి పక్కా ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని ఇరిగేషన్ అధికారులకు చెప్పారు. జిల్లాలో అకాలవర్షాల వల్ల దెబ్బతిన్న పంటల నమోదు పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదికను పంపాలన్నారు. జిల్లాలో ఇ.కె.వై.సి 16 శాతం పెండింగ్ ఉందని వెంటనే నూరు శాతం పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలో నాబార్డ్ బ్యాంక్ ద్వారా అందించే వ్యవసాయ రుణాలను వినియోగించుకోవాలన్నారు. రైతులకు భూసారానికి ఉపయోగించే నవధాన్యాలను కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం మొబైల్ ఆక్వా ల్యాబ్‌ను ప్రారంభించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దశరథ మహారాజు, జాయింట్ కలెక్టర్ సి. హెచ్ శ్రీధర్, వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, మత్స్య శాఖ జె.డి సురేష్, ఉద్యానవన శాఖ ఏ.డి జెనెమ్మ, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

కంభంలో గాలివాన బీభత్సం

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురుగాలుల ధాటికి పలుచోట్ల చెట్లకొమ్మలు విరిగిపడ్డాయి. బస్టాండు వద్ద ఒక స్వీట్ల దుకాణంపై వేసిన రేకులు గాలికి ఎగిరిపోయాయి. ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ప్రజలు సేద తీరారు.